సరళ ప్రేమించింది

లోకం ఏమైపోయినా లెక్క చేయకుండా ఎప్పుడూ హుషారుగా వుండే సుబ్బారావు అనాదావిధంగా వుంటే నా మనస్సు కలవరపడిపోయింది. కళా విహీన దృక్కులను శూన్యంలోకి ప్రసరింపజేస్తూ అలాగే కూర్చున్నాడు. నిశ్శబ్దతను భరించలేక "ఏమిటోయ్. అలాగున్నావ్" అన్నాను.

శూన్యంలోంచి చూపు మరల్చనే లేదు వాడు. మనిషిని కదిపి మళ్లీ అడిగాను. వాడు మాట్లాడలేదు. వాడికి నావద్ద దాపరిక మేమీ లేదు. నాతో చెప్పగూడని విషయా లేమీ లేవు. "చెప్పకుంటే నామీద ఒట్టు" అన్నాను. టేబిల్ సొరుగులోంచి ఓ పాత డైరీ తీసి, ఒక పేజీ చూపి "యిక్కడినుంచి చదువు. అర్థమౌతుంది." అన్నాడు.

*　　*　　*

14, ఆగస్టు, 53.

"సాయంకాలం కడపటి గంటలో క్లాసు ఎగ్గొట్టి వస్తున్నాను. కొంత దూరం వచ్చేప్పటికి సరళకూడా వెళ్తూండడం చూచాను. ఆమెతో మాట్లాడేందు కిదే సమయమనుకుని నడక వేగం హెచ్చించి ఆమె ప్రక్కను చేరాను.

ఏమండీ కాలేజినుంచి వచ్చేస్తున్నారే?" అన్నాను.

"ఏం లేదండి తలనొప్పిగా వుంది. అంతే," అంది ఆమె తల వొంచుకునే.

ఆమె బాధ ఉపశమనం చేసేందుకు నావద్ద ఏదీ లేకపోయినందుకు ఎంతో చింతించాల్సొచ్చింది.

నా జీవితంలో నా ప్రేమకు పాత్రురాలైన వ్యక్తి ఆమే. ఒక్క రోజు ఆమెను కాలేజిలో చూడకుండా దినం గడపలేను. కాని ఆమెతో మాట్లాడే అవకాశం ఎన్నాళ్ళకూ రాలేదు. నేనూ, భాస్కరం ప్రక్క ప్రక్కనే కూర్చునేవాళ్ళం క్లాసులో ఆమె కళ్ళు మావైపే ... ముఖ్యంగా నావైపే వుండేవి. అవే మాట్లాడుకునేవి . నవ్వుకునేవి. నా ప్రేమ నామె గ్రహించినందుకు పొంగిపోయాను..."

*　　*　　*

"ఎవ్వరా ఈ సరళ" అన్నాను సుబ్బారావుతో.

"లక్ష్మీ ప్రెస్ యజమాని శంకరనారాయణగారి ఏకైక పుత్రిక" అన్నాడు సుబ్బారావు.

డైరీ పేజీలు త్రిప్పాను.

20, ఆగస్టు, 53:

తెల్లవారకముందే గది తలుపు బాదిన శబ్దమైంది. నా పేరెట్టి గొంతెత్తి పిలవడం కూడా వినిపించింది. బద్ధకంగా లేచి తలుపు తీశాను. అజానుబాహుడు, అరవింద దళాయితాక్షుడు... ప్రాణస్నేహితుడు... ప్రక్క సీటువాడు... భాస్కరం నిల్చున్నాడు నవ్వుతూ.

"ఏంరా! ఏం కొంప మునిగింది? ఇంత ప్రొద్దున్నే తయారయ్యావ్", అన్నాను విసుగా.

"భాన్సురా. ఛాన్సు! నేనంటే ఏమను కున్నావ్... పా లోపలికి" నన్ను నెట్టుకుంటూ లోపలికి దూరాడు.

భాస్కరం ప్రారంభించాడు. "రాత్రి సినిమాకెళ్లాను. సరళ గూడా వచ్చింది. కూడా ఓ చిన్న పిల్లని వెంటేసుకొచ్చింది. ముందు నన్ను చూచి నవ్వింది. తిన్నగా ఆమె వెనకాలే సీటు సంపాదించాను.

ఆర్. ఎమ్. జె. కృష్ణమూర్తి

అక్కడ ఆట్టే జనంగూడా లేరు. పిక్చరు ప్రారంభించాక ఆ చిన్న పిల్ల నిద్ర పోయింది. ఇక మేమిద్దరం మాటల్లోకిదిగాం. మాటల్లో ఆమె నన్నెంతో ప్రేమిస్తున్నట్టుగా చెప్పింది. అబ్బ! నిజంగా సరళ పలుకులు చిలుకపలుకులు. ఆమె కంఠం కోకిలకంఠం. అసలు ఆమె వికసించిన లక్షగులాబీ పూలతో నిండివున్న దివ్యక్షేత్రం" అంటూ తన్మయత్వం బొందాడు భాస్కరం.

నామీద పది పిడుగులు ఒక్కసారిగా పడ్డట్టయింది!

వెయ్యి విమానాలు నా చెవిచుట్టూ తిరిగినట్టయింది!!

ఓ వంద ఆటంబాంబులు నామీద వర్షించినట్టయింది!!!

"నీవు మాట్లాడావుట గదుటోయ్ సరళతో" అన్నాడు భాస్కరం.

"అని నీకు చెప్పిందా?"

"ఆ, నిన్ను ఆమె చాలా మెచ్చుకుందిరా. ఆ రోజు నీవు చాలా బాగా పాడావుట. బాగా సాధనచేస్తే నీవూ మహమ్మద్ రఫీ బావమరదుల్లా వుంటారుట సంగీతంలో."

వాడి మాటలు నా చెవుల్లో దూరటం లేదు!

12, సెప్టెంబరు 53:

గదితలుపు తియ్యగానే ఓ కవరు కనిపించింది. చించాను. దాన్లోని ఉత్తరంపైన "దీన్ని మీ స్నేహితుడు భాస్కరంగారికివ్వండి...సరళ" అని వ్రాసివుంది. తెరచి చూడాలని వుబలాటపడ్డాను. తెరిచాను. అంతా ప్రేమ గొడవే. ఆవిడ కేనాటికైనా భాస్కరమే శరణ్యమట. కాని నాడు ఆత్మహత్య తథ్యమట. ఈ వ్యవహారమే అంతా... దాన్ని చించి దూరంగా పారెయ్యాలనిపించింది. కాని ప్రాణ స్నేహితుడు భాస్కరం. ఈ విషయం తెలిస్తే బాధ పడతాడు నేను వాళ్ళిద్దరి దృష్టిలో ఓ నీచుడినై పోతాను.

ఆ ఉత్తరం భాస్కరానికివ్వక తప్పింది గాదు.

*　　*　　*

ఆ తర్వాత భాస్కరానికి ఎన్నో ఉత్తరాలు నా అడ్రసుకే వచ్చాయి. అన్నిట్లోనూ నన్నూ, నా సంగీతాన్నీ ఎంతో మెచ్చుకుంటూ వ్రాసేది.

ఆమెనుంచి నే నాశించింది ప్రేమ కాని నాకు లభించింది మెప్పులు. కడకు వీళ్లిద్దరి మధ్యా 'నేనో' అను సంధాన కర్తగా తయా

తెల్ల వెంట్రుకలుండవు

(GOVT REGD)

రంగులనుచూచి మోసపోవద్దు,అది తాత్కాలికము మా సువాసన "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60 సం॥ ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును ఇదిగాక మెదడుకు చల్లదనము నిచ్చును, ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు జ్ఞాపకశక్తిని కంటిచూపును వృద్ధిచేయును, కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు 5-0-0 3 సీసాలు రు,12-0-0, సగము నెరసివుంటే ఒక సీసా రు. 6-0-0, 3 సీసాలు రు. 15/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/- లు 3 సీసాలు రు. 18/- లు పని చేయలేదని ఋజువుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును కోరినవారికి పాలసీ.

GENERAL LABORATORIES,
(P. W) P.O. Rajdhanwar (H. Bhag.).

రయ్యాను. ఆవిడవద్దనుంచి వచ్చే ఉత్తరా లన్నీ భాస్కరానికి అందజేసేవాడిని. భాస్కరం ఉత్తరాలు రాసే పద్ధతే వేరు. ఓ వలభై పేజీల పుస్తకంకొని దాన్లో నాలుగైదు పేజీలు వుత్తరంరాసి, ఆమె కాలేజీ కెళ్ళేప్పుడు ఆ పుస్తకాన్ని రిక్షాలో పడేసేవాడు. ఇదే వాడి పద్ధతి

ఈ విషయాలన్నీ నాకు తెలుసు. కాని ఏమీ చేయలేనివాణ్ణయ్యాను. ఒక్కో వుత్తరం వచ్చినపుడు నా హృదయం బ్రద్దలయ్యేది. అసూయ ముంచుకొచ్చేది. పిచ్చివాడిలాగ గంతులేసేవాడ్ని. భాస్కరంతో తెగతెంపులు చేసుకోవాలనుకునేవాణ్ణి కాని అలా ఏనాటికి జరిగేది కాదు.

కాలేజిలో ఆవిడ ముఖం చూడ్డం మానేశాను. అంతకుమునుపుగూడా ఆమె చూచింది భాస్కరంవైపే నావైపేనని భ్రమపడి ఈ స్థితికి వచ్చాను. నన్ను నేనే ఊబిలోకి దించుకున్నాను కడకు మనశ్శాంతి లేని వాణ్ణయ్యాను.

* * *

1, అక్టోబరు, 53 :

నా చిన్ననాటి స్నేహితుడు ప్రభాకరం రోడ్డుమీద కనిపించాడు. పిచ్చాపాటి మాట్లాడి, తర్వాత కలుసుకుంటానని వెనక్కి తిరిగాను. సరళ ఆ రోడ్డమ్మటే వస్తూంది. ఆమె ముఖంలోకి చూచి ఎన్నో రోజు లయింది. ఆమెనుంచి చూపులు మరల్చుకోడం అలవాటయిపోయింది. తక్షణం తల దించేసి నెమ్మదిగా నడుస్తున్నాను.

నా స్నేహితుడు ప్రభాకరం సరళను పలకరించాడు. అలా వెళ్లి కాఫీ తాగుదాం రమ్మన్నాడు సరళని. ఆమె రానని చెప్పడం నాకు వినిపించింది. "అవున్లే. నువ్వెందుకొస్తావ్" అన్నాడు ప్రభాకరం అదోవిధంగా ముఖం పెట్టి. ఆమె చరచరా వెళ్లిపోయింది.

2, అక్టోబరు, 53 :

ఓ ఉత్తరం సరళవద్దనుంచి భాస్కరానికి వచ్చింది. అందులో రాసివుంది "మీ స్నేహితుడు సుబ్బారావు మంచివాడనుకున్నాను. పయోముఖ విషకుంభం. తేనెపూసిన కత్తి. మన విషయమంతా నిన్న మా బావ ప్రభాకరానికి చెప్పినట్టున్నాడు. మాబావ నాతో ముభావంగా వుంటున్నాడు. నాకేదో భయంగావుంది. మీరు మీ స్నేహితుడ్ని నమ్మకండి. అతను మంచివాడు కాదు"—

నాకాళ్ళక్రింది భూమి గిర్రున తిరిగిపోతోంది. ఏ పాపమూ ఎరుగని నామీద ఈ నిందా! ప్రభాకరం సరళకు బావవుతాడని నాకు తెలీదు. సరళ విషయం ప్రభాకరంతో ప్రస్తావించాల్సిన అవసరం నాకు కలగలేదు. ఈ నిందను నేనెలా భరించగలను! భాస్కరానికి నేనెలా నచ్చచెప్పగలను! నా నిర్దోషిత్వాన్నెలా ఋజువుపరచుకోగలను!

భాస్కరం వుత్తరం చదువుతున్నపుడు వాడి ముఖకవళికలు గమనిస్తూ కూర్చున్నాను. క్రమంగా ముఖం కోపంతో ఎర్రబడిపోయింది ఉత్తరమంతా చదివి పళ్ళు పటపట కొరికాడు. వాడి కళ్లలోని ఎరుపురేఖల్ని గమనించాను. వణికిపోయాను. వీడూ అదే నమ్మాడా?...నా నిర్దోషిత్వాన్ని ఋజువు చేసుకోలేనా? ఈ నిందను నేను మోయాల్సిందేనా?...

భాస్కరం కంఠం ఖంగుమంది.

"నాకు ముందే తెలుసు. ఆడవాళ్ళతో కొంచెం జాగ్రత్తగా వుండాలి. మనిద్దరం స్నేహితులమనీ, మనిద్దరిమధ్య తగాదా పెట్టాలనీ కుట్రబన్నింది. వీడు...యీ భాస్కరం యిలాంటివాటికి లొంగే రకం గాదని తెలీదు గాబోలు. అప్రాచ్య..."

"ఏమిటి భాస్కరం. ఆవిడ రాసిందే అనుకో. పోనీ, దీన్లో మనకేం పోయింది" అన్నాను. వాడికి నాపైనుండే ప్రేమకీ, అచంచల విశ్వాసానికీ నాకే ఆశ్చర్యమేసింది. వాడే నేనైతే ఎలా వుండేదో పరి

మనోహరమైన కేశములకు
సులభమైన కిటుకు

తాతావారి
సుగంధిత కొబ్బరి
తలనూనె
మరియు
షాంపూ

ది తాతా ఆయిల్ మిల్సు కంపెనీ లిమిటెడ్.

★ సరళ ప్రేమించింది ★

స్థితి? భాస్కరంలాంటి స్నేహితుడు నాకున్నందుకు ఎంతో గర్వపడ్డాను. మా ఇద్దరి జీవితాల్లోనూ, మా స్నేహానికి ప్రతి బంధకాల్ని ఎవ్వరూ కల్పించలేరని వుప్పొంగిపోయాను.

8, అక్టోబరు, 53

హడావుడిగా వచ్చాడు భాస్కరం.

"ఎడా పెడా తిడుతూ వ్రాసేశాను. దానికి బాగా బుద్ధి చెప్పాను ఇక యిలాంటి విషయాలెత్తితే నీ ముఖం చూడనన్నాను. ఇప్పుడే రిక్షాలో పడేసి వచ్చాను. మంచి నీళ్ళు..." అన్నాడు.

బ్రహ్మానందమైంది. వాడిలాంటి స్నేహితుడు నాకున్నందుకు నే నెంతో పుణ్యం చేసుకున్నాను. నన్ను నేను అభినందించుకున్నాను. కాని పైకి అనలేకపోయాను-అదే నాలో వుండే బలహీనత—

5 నవంబరు 53:

భాస్కరం జేబులోంచి ఓ శుభలేఖ తీసిచ్చాడు.

"ఒరేయ్. నిన్ను పెళ్ళికి పిలవడమేమిటోయ్, పిచ్చిగాని. ఆ రోజు సర్వం నువ్వే చూడాలిరా. మన ఫ్రెండ్సుకు కావలసిన వన్నిటికీ నువ్వే ఇన్‌ఛార్జి" అన్నాడు

"అయితే ఎవరితోరా పెళ్ళి - సరళతోనే.. ?"

"ఛా.. దాన్నెవడ్రా చేసుకుంటాడు? నీకూ నాకు వ్యవహారం పెట్టాలని చూచిందే! దాన్ని చేసుకోను నేనంత తెలివిహీనుణ్ణా నీ అర్థం. కవరు తీసి చూడు తెలుస్తుంది" అన్నాడు భాస్కరం.

2, డిసంబరు, 53

భాస్కరం పెళ్ళివైభవంగా జరిగింది. పెళ్ళికుమార్తె మహాలక్ష్మిలా వుంది. భాస్కరం అదృష్టవంతుడు.

4 డిసంబరు 53.

మళ్ళీ సరళవద్దనుంచి వుత్తరం వచ్చింది. కాని అది నాకే వ్రాయబడి వుంది.

"భాస్కరాన్ని నేను హృదయపూర్వకంగా ప్రేమించాను. అతనూ నన్నావిధంగానే ప్రేమిస్తున్నాడని నమ్మాను. నన్ను పెళ్ళాడతానని మాటిచ్చాడు. నన్ను స్వర్గంలో విహరించేట్టు చేస్తానన్నాడు. కాని ఒక్కసారిగా అధోలోకంలోకి తోసేశాడు. నేనే పాపం చేయలేదు. అతన్ని నాదైవంలా పూజించాను. కాని మోసంచేశాడు..." ఇలా సాగింది సరళ వుత్తరం.

కాని నే నేంచేయగలను? ఆమెఖర్మ ఆమె అనుభవించాల్సిందే తప్పదు. భాస్కరం లాంటివాడు అందని మ్రానిపండు. ఆమెది కుచ్ఛితబుద్ధి. పైఅందమే కాని హృదయం మంచిదిగాదు. భాస్కరం మంచిపనే జేశాడు.

* * *

డైరీలో ఇక దీనికి సంబంధించిన విషయాలేమీ లేవు. సుబ్బారావువైపు చూచాను. అతడల్లాగే శూన్యంలోకిమాస్తూ చిన్నగా నవ్వుకుంటున్నాడు. క్రమంగా నవ్వుపోయి ఈలపాటలోకి దిగింది. నెమ్మదిగా, కుర్చీలోంచిలేచాడు. లోపలికెళ్ళి ఓపాతఫైలు పట్టుకొచ్చాడు. తెగిపోయినతంతులు సరిజేయడం ప్రారంభించాడు.

"ఒరేయ్ సుబ్బారావ్. ఈవిషయానికి సంబంధించినదంతా చదివేను. ఇంతకీ ఇప్పుడేం జరిగిందిరా అలావున్నావ్?" అన్నాను.

"ఓస్, అసంగతా? చెబుతానుండరా." మళ్ళీతంతులు కలపడంలో నిమగ్నుడయ్యాడు.

"చెప్పవోయ్," అన్నాను ఫైలు లాక్కుంటూ.

సుబ్బారావు చెప్పాడు—

"రాత్రి సినిమాకెళ్ళాను. అంతా ఆరోజు భాస్కరానికి ఏర్పడ్డ పరిస్థితులే రాత్రీనూ. ఓచిన్నపిల్ల మధ్యలో నిద్రపోవడం, హాల్లో జనం ఆట్టేలేకపోవడం .

"ఏమండీ—మీస్నేహితుడు కులాసా" అంది సరళ నెమ్మదిగా.

"ఆ—"అన్నాను విసురుగా.

"బిడ్డలెందరు ?"

"నలుగురు" అన్నాను సీరియస్‌గా. పెళ్ళయి ఇంకా సంవత్సరం తిరగలేదు.

"ఎందుకండీ అంత కోపం?" అంది. ఆకొద్దివెలుగులో ఆమెకళ్ళలో నీళ్ళుతిరగడం గమనించాను. ఆమెను ఏడిపించాలి. కుళ్ళి కుమిలిపోయేట్టు చేయాలి.. ఎలా?

సరళ మళ్ళీ ప్రారంభించింది:

"ఏమండీ ఓమాట. మీపాటంటే నాకు చాలాఇష్టం. మిమ్మల్ని చూస్తుంటే, మీమాటలు వింటుంటే నే నేదోలోకంలో విహరిస్తున్నట్టు భావించి ఆనందిస్తుంటాను. విధివిలాసము తారుమారైంది. భాస్కరంతో నాపరిచయం ఓ పీడకల. ఆ విషయంలో మీమనస్సు నొప్పించివుంటాను. గతాన్ని మరచిపొండి. క్షమించండి.

ఆవిడముఖం చూచాను. చెంపమీద కన్నీరు సంతతధారగా ప్రవహిస్తున్నాయి.

"మీరు ప్రేమమూర్తులు. కళారాధకులు. మీమనస్సునవనీతము. నన్ననుగ్రహించండి" అంది.

ఆవిడ మాటలు వింటుంటే నావంటిమీద తేళ్ళూ, జెఱ్ఱులూ ప్రాకినట్టుంది.

"నీవు కుచ్ఛితమైన మనస్సుగలదానివే గాకుండా, చంచలహృదయవని ఇప్పుడు తెలుసుకున్నాను. మొదట భాస్కరాన్ని ప్రేమించావు అతను నీకు అందలేదు. ఇప్పుడు నన్ననుగ్రహించమంటున్నావు ఇంతకీ నీవు చెప్పేదేదో తెలిసేట్టు చెప్పు," అన్నాను

"ఏమీ లేదు. మిమ్మల్ని నేను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. మీ స్నేహితుడు నన్ను మోసంచేశాడు. మీ కిష్టమైతే మనిద్దరం వివాహం చేసుకుందాము," అంది జాలిగా, నాభుజంమీద చేయి వేస్తూ.

"నాస్నేహితుడుచేసిన మోసానికి శిక్ష నాకా? నేను అంతటి త్యాగమూర్తిని కాదు. ఆ కోరిక చంపుకో. అని చరచరా లేచివచ్చేశాను" అని ముగించాడు సుబ్బారావు. ★

అతిమూత్రవ్యాధి నెమ్మదించును

మూత్రంలో చక్కెరపోవటం అతిమూత్ర వ్యాధి (DIABETES) అంటారు ఇది ఎంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు ఆరోజుకారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి ఎక్కువగా దాహం, ఆకలి, తరచుగా చక్కెరతోగాని, లేక చక్కెరలేకుండగాని మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి వీనస్ ఫారమ్ అనేక సంవత్సరముల పరిశోధనల ఫలితంగా తయారు కాబడినది దీన్ని వాడటంవల్ల వేనకు వేల మందిమృత్యుముఖమునుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవలేక మూడవ రోజు నుండేమూత్రంలోచక్కెర తగ్గించి అత్యధిక మూత్రంకూడా నివారిస్తుంది మూడురోజుల తర్వాత మీకు బాగా తేలిక ఇస్తుంది దీనికి పత్యంలేదు ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. వివరములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి ఉచితంగా పంపెదము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు. ప్యాకింగు పోస్టేజి ఉచితము.

Venus Research Laboratory(A.P.W)
P. O. Box No. 587, Calcutta.